కథ

# సుమసౌరభం

నవల చదువుతూ, చదువుతూ నిద్రలోకి జారుకొన్న సౌరభ్‌కి ట్రెయిన్ ఏదో స్టేషన్‌లో ఆగడంతో చెలరేగిన కోలాహలానికి మెలకువ వచ్చింది.

లేచి బాత్‌రూమ్ వైపు వెళ్ళి మొహం కడుక్కొని వచ్చి మళ్ళీ తన సీట్లో కూర్చున్నాడు సౌరభ్- చదవడానికి ఇక ఏమీలేక, కంపార్ట్‌మెంట్‌లో ఉన్నవారి వంక దృష్టిసారించాడు.

ఓ వయసు మళ్ళిన జంట- తమ ఇంటి సమస్యల గురించి సీరియస్‌గా మాట్లాడుకొంటూంటే జాలి అనిపించింది. ప్రయాణంలో ఎంజాయ్ చేయనీయకుండా చైస్తోన్న వారి ఆర్థిక పరిస్థితి స్ఫురించి- మరో ఇద్దరు నిద్రలోకి జారుకొని ఉన్నారు.

ఎదురుగా గువ్వల జంటను పోలిన ఓ నవజంట కన్పించారు పావురాలకు మల్లే కువకువలాడుతూ.

అమ్మాయి మెళ్ళోని పసుపుతాడు, కాళ్లకున్న మెట్టెలచుట్లూ, ముఖ్యంగా చేతులకు, కాళ్ళకు పెట్టబడిన, గోరింటాకూ- ఆ జంటకి రెండు మూడ్రోజుల క్రితమే పెళ్ళయిందన్న సంగతిని తెలియచేస్తున్నాయి.

వరుడే సరసాలు ఆడుతున్నాడోగానీ, మాటిమాటికీ ఆమె బుగ్గలు ఎరుపెక్కడం, ''అబ్బ పొండి, ఆ ఊ'' అంటూ ఉండటం సౌరభ్ చెవులబడుతూ ఉంటే ఆగలేక వారి వంక చూశాడు. అతడి చేతులు ఆ అమ్మాయ్ ఒంటిమీద ఎక్కడెక్కడో నర్తించడం గమనించి- వారి ఇబ్బందిని అర్థం చేసుకొని కళ్ళు మూసుకొన్నాడు.

ప్రపంచంలోని ఆనందం, సంతోషం వారిద్దరి మొహాల్లోనే ఉందా అన్నట్లున్న ఆ జంటను తల్చుకోగానే కళ్ళముందు 'సుమ' కన్పించింది. తామిద్దరూ ఒకటై ఉంటే తామూ అలాగే ఉండేవాళ్ళు- సుమతో తన జీవితం కడదాకా పూలతేరు మీద నడిచేదని తన బలమయిన నమ్మకం.

''అంత నమ్మకం ఏంటో?'' ప్రశ్నించిందతని అంతరంగం.

''అన్నం ఉడికిందో లేదో చూడటానికి ఒక్క మెతుకు పట్టి చూస్తే చాలన్నట్లు తను సుమతో ప్రయాణించిన ఆ ఒక్కరోజులోనే ఆమె మనస్తత్వాన్నిట్టే కనుక్కోగలిగాడు. కానీ ప్చ్..ఏం లాభం, తన ప్రపోజల్స్‌కి ఆమె జవాబే ఇవ్వలేదు. ముఖతః అడగాలని వెడితే-వాళ్లక్కడ్నుండి ఖాళీ చేసి వెళ్ళారని మాత్రమే తెలిసింది. దాంతో పిచ్చెక్కినట్లే అయింది.

పేపర్ ద్వారా ప్రకటన ఇద్దామా అన్పించినా ఆమె మనసేంటో తెలుసుకోకుండా ఏమివ్వాలన్న సందిగ్ధం- తీరా ఇచ్చినా ఆమె దాన్నెలా రిసీవ్ చేసుకుంటుందోనన్న అనుమానంతో ఆ ప్రయత్నం విరమించుకొన్నాడు.

**జీవితంలో కాస్త స్థిరపడ్డానన్న భావం కలగ్గానే సుమకి తన ప్రపోజల్ గురించి రాశాడు. జవాబు రాలేదు. దాంతో ముఖాముఖి మాట్లాడాలని ఆమె అడ్రస్‌కి వెళ్ళాడు. వాళ్ళక్కడనుంచి ఖాళీ చేసారని తెలిసి హతాశుడయ్యాడు. ఎంతగానో ఆమె జాడ కోసం ప్రయత్నించాడు. తన అడ్రసైతే ఆమె దగ్గర ఉంది కదా- తనైనా రాయొచ్చు గదాని బాధపడ్డాడు.**

ఎన్నో పెళ్ళి సంబంధాలొస్తున్నా ఏ అమ్మాయీ 'సుమ' కాలిగోటికి సరితూగేలా లేదనిపించడంతో, తనతోటి వారందరికీ పెళ్ళిళ్ళయి పిల్లల తండ్రులయినా తనూ, వివేక్ మాత్రమే మిగిలారు, బాచిలర్స్‌గా.

''వివేక్‌కి- నీకూ నచ్చిన పిల్ల రావాలంటే ఈ జన్మ సరిపోయేలా లేదు'' అంటూ ఫ్రెండ్స్ గేలి చేసినా, తమకు నచ్చేపిల్ల కోసం పెళ్ళిని వాయిదా వేస్తూ వస్తున్నారు.

ఆఖరికి వివేక్ కూడా 'శుభలేఖ' పంపించాడు. ఇక మిగిలింది తనొక్కడే.

''అబ్బ- మారుమూల పల్లెటూళ్ళో పెళ్ళి- మాకు రావడం కుదరదు'' అంటూ రకరకాల కారణాలతో మిగిలిన ఫ్రెండ్స్ అనేసరికి- అర్జెంట్ మీటింగ్స్ ఉన్నా- నష్టం వేలల్లో వస్తుందన్పించినా, స్నేహానికి విలువనిచ్చి ఈ ప్రయాణం పెట్టుకొన్నాడు సౌరభ్.

''అమ్మకదో ఆశ- పెళ్ళిళ్ళలో పెళ్ళికాని వాళ్ళకి పెళ్ళి కుదుర్తుందని. అందుకే పోరు పెట్టింది వెళ్ళమంటూ. కానీ తనకేమాత్రం ఆశలేదు. ఈపాటికే ఆమె పెళ్ళయి- చంకలో పిల్లాణ్ణేసుకొని 'అంకుల్' అంటూ తనని పరిచయం చేసినా ఆశ్చర్యపోనక్కర్లే'' అనుకొన్నాడు. ఆ ఊహకి, అతడి పెదవుల మీద చవితినాటి చంద్రుడిలా నీరస దరహాసం విరిసింది.

''ష్..చేయి తీయండి- ఎవరన్నా చూస్తే బాగోదు'' గునుస్తున్నట్లుగా అంటోంది నవవధువు.

''అందరూ నిద్రపోతున్నార్లెద్దూ- చూసినా కొత్తబిచ్చగాడు పొద్దెరగడు అన్నట్లుంటార్లే'' అంటూ ఆమెనెక్కడెక్కడో తడుముతున్నాడు. ఓరగా తెరిచిన కళ్ళనిక బలంగా మూసుకొన్నాడు సౌరభ్.


కళ్ళు మూసుకొన్న అతని మనసునిండా సుమ రూపం నర్తించసాగింది. తన మనసుకి స్వాంతన లభించాలంటే తమ పరిచయాల్ని కళ్ళ ముందుకి తెచ్చుకొంటుంటాడు సౌరభ్. ఇప్పుడూ అదే పని చేయసాగాడతడు.

★ ★ ★

''మీరెందాకా వెడుతున్నారండి? ఇందాకట్నుండి బోర్ కొట్టి ఛస్తున్నా- ఏమన్నా మాట్లాడండి'' అంది మెరుపుతీగెలా వున్న ఎదుటి సీట్లోని అమ్మాయి.

ఆమె చొరవకు కల్గిన ఆశ్చర్యాన్ని కన్పించనీయకుండా ''నేనూ అదే అవస్థలో ఉన్నాను. పలుకరిస్తే మీ అమ్మాయిలు 'రౌడీ' అన్న బిరుదు తగిలిస్తారని- పలుకరించే సాహసం చేయలేదు. వెడుతున్నది హైదరాబాద్‌కి. నాపేరు సౌరభ్ . ఇంటర్వ్యూకి వెడుతున్నా''

''కొంపదీసి నన్నిప్పుడు మీరు రౌడీపిల్లనుకోడం లేదుగా'' తమాషాగా కళ్ళు రెపరెపలాడిస్తూ అంది ఆ అమ్మాయి చిన్నగా నవ్వుతూ.




నవ్వితే మరీ బావుందీపిల్ల అనుకొన్నాడు సౌరభ్.

''మీ పేరేంటో తెల్సుకో వచ్చా?'' అన్నాడు.

''వైనాట్- మీ పేరైనా సౌరభం వచ్చేది నానుండే. ఐ మీన్, నా పేరునుండే. నా పేరేంటో చెప్పుకోండిక'' అంది నవ్వుతూ.

అలా చనువుగా మాట్లాడుతోన్న ఆ అమ్మాయి ఓ చిన్ననాటి నేస్తంలాగా అన్పించిందతనికి. కాస్త ఆలోచించి ''పుష్పలతనా'' అడిగాడు.

''కొంచెం కర్టక్టేగానీ మరో పేరు గేస్ చేయండి'' అందామె.

దాంతో ఉత్సాహం పుంజుకొని ''కుసుమా?'' అడిగాడు.

''ఆ..అదే..కాస్త షార్ట్‌చేస్తే సరి. మై నేమ్ ఈజ్ సుమ- పూర్తిపేరు సుమలత'' అంది.

''వెరీ నైస్ నేమ్'' అన్నాడు సౌరభ్.

''నేనూ హైదరాబాద్‌కే ఇంటర్వ్యూకి వెడుతున్నా, మా ఇంట్లోవాళ్ళకది ఇష్టంలేదు. నా ప్రియనేస్తం ఇచ్చిన సలహా పాటించడం నాకల వాటు. అందుకే బయల్దేరాను''

''ఏం.. మీ ఇంట్లోవాళ్ళకెందుకిష్టం లేదు'' అడిగాడు.

''ఏముంది. పెళ్ళి చేసి ఆడపిల్ల భారం దించుకోవాలన్న సగటు తల్లిదండ్రులు, అదీగాక మా చెల్లెలికి మేనరికం ఉంది. ఇద్దరికీ కలిపి చేసేస్తే ఖర్చులు కలిసొస్తాయన్న భావన'' అందామె.

''మరికనేం- ఓ.కె అనొచ్చుగా'' అన్నాడు బలవంతంగా.

''ముక్కూ_మొహం ఎరుగని మనిషిని పెళ్ళి చేసుకొంటే ఎలాగా? మావాళ్ళు ఇప్పటి తమ స్థితికి తగ్గట్టు ఏ గుమాస్తానో కట్టబెడతారు. నాకది ఇష్టం లేదు. సారీ! గుమాస్తాగిరిని తక్కువచేసి మాట్లాడటం లేదు. నేను గమనిస్తోన్న అనేక కుటుంబాలలో డబ్బు లేమితోనే రకరకాల గొడవలు. అవి అవాయిడ్ చేయాలంటే ఆర్థిక పరిస్థితి బావుండాలి. కనీసం ఇద్దరూ జాబ్ హోల్డర్స్ అయినా బావుంటుంది. నేను ప్రైవేట్ ఎం.బి.ఏ చేస్తున్నా- అదీయేడాది కంప్లీటయితే మంచి జాబ్ రావొచ్చని నా అభిప్రాయం. అలా రెండేళ్ళయినా జాబ్ చేసి, మంచి వరుడిని సంపాదించాలని నా ఆశ. ఇదేం దురాశో- అత్యాశో కాదుగా'' అంది.

సౌరభ్‌కి ఆమె భావాలు ముచ్చటగొల్పాయి. తనూ అలాగే అనుకొంటున్నాడు కాబట్టి, జీవితంలో స్థిరపడ్డాకే పెళ్ళన్నది తన అభిమతం. తన భావాలే ఆమె నోటివెంట వచ్చాయి. అంతే.

అంతేకాదు. కళలు, రచనా వ్యాసంగాల పట్ల ఇద్దరి అభిప్రాయాలు కలిసాయి. ఇలా అభిరుచులు కలిసిన అమ్మాయే తన లైఫ్ పార్ట్‌నరైతే ఎంత బావుంటుందన్న ఆలోచన మెదిలింది. ప్రపోజ్ చేస్తేనో- అనుకొని కూడా 'లైఫ్‌లో

**వాలి హిరణ్మయీదేవి**

సెటిల్ కానిదే పెళ్ళొద్దని' తననుకున్నదీ, ఆ అమ్మాయ్ చెప్పిందీ గుర్తొచ్చి- ఆ ప్రయత్నం విరమించుకొన్నాడు.

ఏదో స్టేషన్‌లో చాలాసేపు ట్రైన్ ఆగింది. సుమ గబగబా రైలు దిగి వెళ్ళి రెండు భూమి వీక్లీలు కొని పట్టుకొచ్చింది. వాటిని ఆమె చేతిలో చూస్తూ ''రెండెందుకు కొన్నారు'' ఆశ్చర్యంగా అడిగాడు సౌరభ్.

''మన పరిచయానికి గుర్తుగా మీకూ ఒకటిద్దామని'' అంటూ ఆ వీక్లీ అందించింది. తనకంత మాత్రం తట్టనందుకు కించిత్తు నొచ్చుకున్నాడు సౌరభ్.

ఆమె మాగజైన్‌లో ఏదో వెదుకుతూ గబగబా పేజీలు తిరగేస్తూ ఉంటే ''ఏం వెదుకుతున్నారు'' అనడిగాడు.

''నా ఆర్టికల్ వచ్చిందో లేదో చూసుకొంటున్నా'' అంది మామూలుగా.

''ఏంటీ మీరు రచయిత్రి కూడానా'' కాస్త ఆశ్చర్యంగా మరికొంత ఆనందంగా అడిగాడు సౌరభ్.

''అంత పేరున్న రచయిత్రిని కాదులెండి. కొత్త రకం వంటలు, చిన్న చిన్న ఫీచర్స్, మినీ కథలు గట్రా రాస్తుంటానంతే'' అంది కొద్దిగా సిగ్గుపడుతూ.

''అవిమాత్రం అందరూ రాయగలరేంటి? నేనెవరికైనా లెటర్ రాయాలంటే ఎంత ప్రయాసపడేవాడినో, ఇప్పుడైతే ఫోన్‌లో చ్చేశాయ్ కాబట్టి ఆ బాధ తప్పింది'' అన్నాడతను.

''నాకు లెటర్స్ రాయడం చాలా ఇష్టం. మా ఫ్రెండ్స్‌తో ఫోన్‌లో మాట్లాడే అవకాశం ఉన్నాసరే..లెటర్సే రాస్తుంటాను. ఈ ఫోన్‌లు మన లేఖాసాహిత్యాన్ని మింగెయ్యడం-నాకు మింగుడు పడని విషయం అంటే నమ్మండి'' అంది సుమ, మాగజైన్ తెరుస్తూ.

''చాలామంచి అలవాటు. నేనూ ఆ అలవాటు చేసుకోవాలి'' అనుకున్నాడు సౌరభ్.

''ఏంటీ..వీక్లీ అప్పుడే మూసేసారు. అన్నీ చదవరా'' అంది ఆశ్చర్యంగా.


''ఊహు..నచ్చిన సీరియల్స్, కథలు మాత్రమే చదువుతాను. మిగతా శీర్షికల్ని అంతగా చూడను'' అన్నాడతను.

''నేనైతే అన్నీ చదువుతూ ఉంటాను. కొన్ని కథల్లో ఇచ్చే పరిష్కారాలు, డాక్టర్ల సలహాలు, సైకియాట్రిస్టులు ఇచ్చే జవాబులూ, వేటినీ వదలను. ఆ సమస్యలెవరివైనా అందులో కొన్ని మనకీ ఉంటాయ్ గదా..కొన్ని కొన్ని సమస్యలకలాంటి జవాబుల్ని చూసే, నా సమస్యలకి పరిష్కారం వెదుక్కున్నానంటే నమ్మగలరా?'' అంది సుమ.

''ఇంత చిన్న వయసులో ఏం సమస్యలబ్బా?'' అన్నాడు సౌరభ్-అన్న వెంటనే బాధపడ్డాడు. తనకైతే తల్లీ తండ్రీ అన్నీ ఏ లోటూ లేకుండా అమర్చారు. అందరికీ ఆ అవకాశం ఉండదుగా అనుకుంటూ.

## న్యూలుక్

**మొన్నమొన్నటి వరకూ బొద్దుగుమ్మలా ఉన్న రాశి ఇప్పుడు ఎక్సర్‌సైజ్‌లు చేస్తూ స్మార్ట్‌గా తయారవుతోంది. తెలుగు, కన్నడ చిత్రాల్లో నటించి ఎంతో పేరు తెచ్చుకున్న రాశి ఇప్పుడు ఒక్కసారిగా తెరమరుగైపోయింది. తాజాగా సంచలన దర్శకుడు తేజ కొత్త చిత్రంలో నటించే ఛాన్స్ కొట్టేసింది. 'రాజా నరసింహ' చిత్రం షూటింగ్‌లో బిజీగా ఉన్న రాశి తన మనసులోని మాటల్ని బయటపెట్టింది. 'ఈ చిత్రంలో రమ్యకృష్ణతో కలిసి నటిస్తున్నాను. ఈ సినిమా ఇద్దరికీ పేరుతెస్తుంది' అంటోంది. మరిన్ని యూత్ ఓరియెంటెడ్ చిత్రాల్లో నటించాలనుకుంటున్న రాశి ఇప్పుడు కొత్త తేజంతో కన్పిస్తోంది.**



''డిగ్రీ కంప్లీట్ కాగానే కంప్యూటర్ కోర్స్ చేయాలనుకున్నాను. అదేమో మా ఆర్థిక పరిస్థితికి తగ్గట్లు లేదు. ఆ వారమే ఎవరిదో ఇలాంటి సమస్యకు ''కష్టమైనా ఇష్టమైనా వాటిని పొందాలంటే మరింత కష్టపడాలి. మనిషి ఒక లక్ష్యం పెట్టుకొని, దాన్ని సాధించే ప్రయత్నం చేసి దాన్ని పొందాక కలిగే ఆనందం, తృప్తి అనుభవించి తీరాలి'' అని రాసింది చదివి పొద్దుటిపూట ట్యూషన్స్ పార్ట్‌టైమ్ చూసుకొని, ఆ కోర్స్‌ని కంప్లీట్ చేశాను. దాంతో నాకు మంచి జాబ్ వచ్చిందిగానీ ఇంటికి చాలా దూరం-అందులో చేరాలా వద్దా అన్న సంశయం, మరో వీక్లీలోని సమస్యా పరిష్కారం ద్వారా సరి చేసుకుని చేరాను. ఇప్పుడు దానికన్నా మంచి ఆఫర్ ఉన్న జాబ్-అందుకే లీవ్ పెట్టిఇంటర్వ్యూకని బయల్దేరాను. ఈ ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయితే మావాళ్ళని వదిలి దూరంగా ఉండాల్సి వస్తుందన్నదే బాధ'' అంది సుమ.

''మరి మీవాళ్ళని వదిలి ఉండేకన్నా ఉన్న ఊళ్ళోని ఉద్యోగం చేస్తూ ఉండటమే బెటరేమో కదా'' అన్నాడు సౌరభ్.

''ఓ విధంగా ఆలోచిస్తే అదే కర్రెక్ట్. కానీ చెప్పాగా. మా ఇంటి ఆర్థిక పరిస్థితికి నేను మంచి జాబ్ చేయటం అవసరం. నా తర్వాతి చెల్లెళ్ళిద్దర్నీ కాలేజ్‌లో చేర్పించాల్సి ఉంది వచ్చే ఏడు. వాళ్ళూ డిగ్రీహోల్డర్స్ కావాలంటే డబ్బుండాలి. మానాన్నగారు వచ్చే ఏడాదే రిటైరయిపోతున్నారు. మేము మావాళ్ళకి చాలా లేట్‌గా పుట్టడంతో ఈ సమస్య. నా తర్వాత బాబుకోసం చూస్తే కవల ఆడపిల్లలు పుట్టారు. దాంతో ఫామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకొన్నారట. ఇదంతా తెలీనివాళ్ళేమో 'ముగ్గురాడపిల్లల్ని ఈ రోజుల్లో కన్నారా' అంటూ ముక్కున వేలేసుకుంటే-నాకు చాలా కోపం వస్తుంది. మావాళ్ళని ఎవరేమన్నా నాకు పట్టరాని కోపం వస్తుంది. అందుకే మేం ముగ్గురం మా పేరెంట్స్‌కి పేరు తెచ్చేలా ఉండాలనుకొంటున్నాం.''

రెప్పార్చకుండా చూస్తూ ఉండిపోయిన సౌరభ్ కళ్ళముందు చేతివేళ్ళనాడిస్తూ ''ఓ మహాశయా? ఎక్కడికి వెళ్ళిపోయారు'' అడిగిందామె.

''ఉహూ..టైమ్‌ని వేస్ట్ చేయకుండా మీరు చేస్తున్న ప్రయత్నాలకి అబ్బురంగా ఉంది. మేమంతా టైమ్‌ని ఎంతగా వేస్ట్ చేస్తున్నదీ గుర్తుకొస్తోంది'' అన్నాడతను సిన్సియర్‌గా.

''మా మేస్టారొకరు చెప్పేవాళ్ళు. బంగారంలోని ప్రతీ కణానికి ఎంత విలువ ఉందో. జీవితంలోని ప్రతి క్షణానికి అంతే విలువ ఉంది'' అందామె.

ఆ మాటలతని హృదయంలో నిక్షిప్తమైపోయాయి. ఆమె బుక్ మీద రాసిన ''విష్ యూ ఆల్ సక్సెస్ ఇన్ యువర్ ఇన్‌డీవర్స్'' అన్న మాటలతో పాటు. ఇంతలో గమ్యం దగ్గర పడుతూండటంతో, ఒకరి అడ్రస్‌లు ఒకరిచ్చిపుచ్చుకొని బరువైన హృదయంతో వీడ్కోలు చెప్పుకొన్నారు.

★ ★ ★

ఆ తర్వాత రెండుమూడు వారాల పాటు జోరుగా ఉత్తర ప్రత్యుత్తరాలు సాగాయి. ఊలోగా సౌరభ్ పూర్వీకులెప్పుడో వేసిన కేస్ వీరికి అనుకూ

లంగా వచ్చి లక్షల ఆస్తి సౌరభ్ వాళ్ళ స్వంతమయింది. దాంతో బిజినెస్ ప్రారంభించాడు సౌరభ్- ఆ హడావిడిలో ఉత్తరాల ఉధృతి కొంత తగ్గింది. ఆ తర్వాత సుమ నుండి లెటర్స్ పూర్తిగా ఆగిపోయాయి.

జీవితంలో కాస్త స్థిరపడ్డానన్న భావం కల్గగానే ఇక తాత్సారం చేయకుండా, సుమకి తన ప్రపోజల్ గురించి రాశాడు. జవాబు రాలేదు. దాంతో ముఖాముఖీ మాట్లాడాలని ఆమె అడ్రస్‌కి వెళ్ళాడు. వాళ్ళక్కడనుంచి ఖాళీ చేసారని తెలిసి హతాశుడయ్యాడు. ఎంతగానో ఆమె జాడకోసం ప్రయత్నించాడు. తన అడ్రసైతే ఆమె దగ్గర ఉంది కదా- తనైనా రాయొచ్చుగదాని బాధపడ్డాడు.

ఆరోజు తనకిచ్చిన పుస్తకం మీద సుమ రాసిన శుభాకాంక్షల వల్లే తన జీవితం మంచి మలుపు తిరిగిందన్న భావం అతని నరనరాల్లో నిండిపోయింది.

ఎన్ని మంచి సంబంధాలొచ్చినా ఒక్కటీ నచ్చేది కాదు. అతని మనసు 'ఏరోజైతే చూశానో నిన్ను- ఆరోజే నువ్వయిపోయా నేను' అంటూ పాడుకొనేది.

కానీ ''ఒకవేళ తనకి పెళ్ళైపోయిందేమో. అందుకే స్నేహానికి స్వస్తి చెప్పిందేమో'' అన్న ఆలోచన రాగానే, మనసంతా బరువయిపోయేది.

కానీ మనిషి ఎప్పుడూ ఆశాజీవే అన్నది నిజం చేస్తూ ఎక్కడికి వెళ్ళినా అతని కళ్ళు 'సుమ' ఎక్కడున్నా కన్పిస్తుందేమోనన్న ఆశతో వెదికేవి- 'మేఘమై నేను వచ్చాను. మెరుపులో నిన్ను వెదికాను' అన్నట్లుగా. సుమతో పెళ్ళి కాలేదన్నమాటేగానీ అతని మనసుకి ఆమెతో పెళ్ళయినట్లు, దాంపత్య జీవితంలో ఎన్నో మధురానుభవాలు పంచుకొంటున్నట్లుగానే అన్పించేది. తొలిచూపులోనే తన మనసునామె ఇంతగా దోచుకోవడం వింతగానూ అన్పించేది. ఇదే వేరేవారి విషయంలో జరిగిందంటే తను నమ్మగలిగేవాడా? అనుకొనేవాడు.

ట్రెయిన్ స్టేషన్ చేరడంతో ఈ లోకంలోకి వచ్చాడు సౌరభ్.

★ ★ ★

ట్రెయిన్ దిగి, బస్, ఆ తర్వాత ఎద్దులబండి పట్టుకొని మొత్తానికెలాగైతేనేం పెళ్ళికి అరగంట ముందుగా చేరాడు. లేట్‌గా వచ్చినందుకు సౌరభ్ మీద అంతెత్తు ఎగిరినా వచ్చినందుకు ఆనందించాడు వివేక్.

''అమ్మాయి ఏం చదివింది? పేరేంటి? ఎలా ఉంటుంది?'' ఆసక్తిగా అడిగాడు.

''డిగ్రీ చేసింది. పేరు రమో..సుమోగానీ మేం స్వప్న అని మారిస్తే అయిష్టంగానే ఒప్పుకొందట'' చెప్పాడు వివేక్.

''ఇదుగో ఫోటో'' అంటూ తన పర్స్ నుండి ఫోటో తీసిచ్చాడు.

ఫోటోలోని అమ్మాయిని చూస్తూంటే ప్రపంచం తలక్రిందులవటం అనేది అనుభవంలోకి వచ్చింది సౌరభ్‌కి. తన ఫీలింగ్స్‌ని దాచుకోవడానికతడు చాలా ప్రయాస పడవలసి వచ్చింది. కారణం ఫోటోలో ఉన్నది సుమనే.

'అయితే ఆ భగవంతుడు వీళ్ళిద్దరికీ ముడిపెట్టి ఉంచాడన్నమాట. అందుకేనేమో ఎంత వెదికినా సుమ తన కంటబడలేదు' అనుకొంటూ ''వివేక్.. మొత్తానికి నీ స్వప్నసుందరి నీకు దొరికిందన్నమాట'' అన్నాడు నవ్వుతూ. ఫ్రెండ్ అదృష్టానికి అభినందిస్తూ.

ఇంతలో కలకలం- వివేక్ తండ్రి రంగారావ్ రంకెలేస్తూ విడిది గదిలోకి వచ్చి ''ముష్టి మూడు లక్షలిస్తామన్నా ఒప్పుకొన్నాను. ఇప్పుడు రెండిస్తార్ట. ఆర్నెల్ల తర్వాత ఒకటిస్తార్ట. ఇలా మాట తప్పేవాళ్ళతో సంబంధం వద్దు. కట్నమే ఇవ్వలేని దరిద్రులు లాంఛనాలేం ఇస్తారు. పండుగా, పబ్బానికి ఏ ముచ్చట తీరుస్తారు'' అన్నాడు ధుమధుమలాడుతూ.

తండ్రి ధాష్టీకం తెలిసిన వివేక్ మ్రాన్పడిపోయాడు.

సౌరభ్ నచ్చజెప్పబోయినా రంగారావ్ అస్సలు విన్పించుకోలేదు. అతనికి వంతగా వివేక్ తల్లి శ్యామల 'మర్యాదలేవీ సరిగ్గా లేవంటూ' అంది. దాంతో అగ్నికి ఆజ్యం తోడయినట్లయింది.

పెళ్ళికూతురి తల్లిదండ్రులెంతగా ప్రాధేయపడుతున్నా రంగారావ్ మొండిగా భీష్మించుక్కూర్చున్నాడు. ''పల్లెటూళ్ళోని ఇంటిని పెళ్ళికనే అమ్మాం. అనుకోకుండా వాళ్ళు వాళ్ళెవరో పోయారనీ, తర్వాత డబ్బులిస్తామని అంటే సరేనన్నాం. ఆ డబ్బు అందగానే తప్పకుండా ఇస్తాం బావగారూ. అమ్మాయి పెళ్ళొద్దంటూ భీష్మించినా దాన్ని ఒప్పించి ఈ పెళ్ళి కుదిర్చాం. ఇదికాస్తా ఇలా అభాసు అయిందంటే అది ఆజన్మాంతం బ్రహ్మచారిణిగా ఉండిపోయినా ఉంటుంది. ఇవి కాళ్ళనుకోండి'' అంటూ రంగారావ్ చేతులు పట్టుకొని బతిమాలుతూ అంటున్నా అతడిలో చలనం లేదు.

''ఇతడే ఇలా ఉంటే సుమ ఎలా ఉందో'' అనుకొనేసరికి ఇక సౌరభ్ ఆగలేకపోయాడు.

''అంకుల్..అతని తరఫున నేను చెక్ రాసిస్తాను. నన్నయితే నమ్ముతారుగా'' అన్నాడు ఆవేశంగా. రంగారావ్ కాస్త మెత్తబడ్డాడు. దాంతో తండ్రి మొండితనం తెల్సి పెళ్ళిమీద ఆశ వదులుకొన్న వివేక్ కళ్ళలోకి జీవం వచ్చింది. సౌరభ్ ఆస్తిపాస్తులు తెలిసిన రంగారావ్ శాంతించి, గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసరికి- అందరూ పెళ్ళి పందిట్లోకి కదిలారు.

ఐదు నిముషాలన్నా కాకముందే మళ్ళీ కలకలం.

పెళ్ళికూతురు తనకీ


## బిజీ గ్రేసీ

'లగాన్'తో బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్ దృష్టినాకర్షించి. ఛాన్స్‌లు కొట్టేసిన గ్రేసీ ఇప్పుడు చాలా బిజీగా ఉంది. ఛాన్స్‌లు వచ్చినప్పుడే వాటిని వినియోగించుకోవాలనుకునే ఈ సోగకళ్ల భామ ఎడాపెడా కాల్షీట్లు ఇచ్చేస్తోంది. 'పెహెలె నజర్ కా పెహ్లా ప్యార్'లో ప్రభుదేవా సరసన నటిస్తోంది. అలాగే తుషార్‌తో కలిసి ఓ చిత్రంలో నటిస్తోంది. వీటన్నిటికి తోడు హనీ ఇరానీ కొత్త చిత్రం 'అర్మాన్'లో కీలకప్రాతని పోషిస్తోంది. 'కథ, దర్శకుడు, హీరోకే నా ప్రాధాన్యత' అని చెప్పే గ్రేసీ బాలీవుడ్‌లో మంచి గ్లామర్, పెర్‌ఫార్మెన్స్ ఉన్న నటిగా ఎదగాలనుకుంటోంది.



పెళ్ళి వద్దంటోంది. ఆ కారణంగా ఇంకా ఇలాంటి డబ్బు మనుషులొద్దు అంటోందనీ, పెళ్ళి చేస్తే చస్తానని బెదిరిస్తోందని తెలీగానే వివేక్ తల సిగ్గుతో కుంగిపోయింది.

''ఇంతోటి సంబంధం రాకపోదు. పదరా, సిగ్గులేదూ ఇంకా నిలబడ్డావ్'' అంటూ రంగారావ్ రంకెలేసేసరికి, తండ్రిచాటు బిడ్డయిన వివేక్‌కి కదలక తప్పలేదు. క్షణాల్లో ఎక్కడి వారక్కడికి జారుకొన్నారు. విడిది ఖాళీ అయి బోసిగా మారిపోయింది.




ఇక క్షణమయినా తాత్సారం చేయలేదు సౌరభ్. జారిపోబోయే అవకాశాన్ని చేజిక్కించుకొనేందుకు పరుగున వెళ్ళి సుమని కలిశాడు. తన మనసు తెలియజేశాడు. అతడిని చూడగానే ఆమె కళ్ళు మెరిశాయి. ''ఒక్క నిముషం'' అంటూ లోపలికి వెళ్ళి, ఆ తర్వాత తన తల్లిదండ్రులతో మాట్లాడి, తన అంగీకారం తెల్పింది.

అదే ముహూర్తానికి సుమా-సౌరభ్‌ల పెళ్ళి రంగ రంగ వైభవంగా జరిగింది.

★ ★ ★



శోభనపు గదిని మరులు కొలిపేలా అలంకరించారు. సుమ రాక కోసం ఎదురుచూస్తోన్న సౌరభ్‌కి క్షణమొక యుగంగా ఉంది. తెల్లటి చీరెలో రాయంచలా కదిలివస్తోన్న సుమని చూడగానే అతన్లో ఆనందం అర్ణవమయింది.

'సిగ్గు తెరలలో కనులు దించుకొని-తలనూ వంచుకొని, బుగ్గమీద పెళ్ళి బొట్టు ముద్దులాడా' అన్నట్లుగా ఉన్న సుమ, తనతో బంగారపు తాళి కట్టించుకొని, భార్యగా మారి, తడబాటు పడుతూ, మెల్ల మెల్లగా వస్తూంటే, ఆ సొగసుకి మరులుగొన్న సౌరభ్‌లో గిలిగింతలు చెలరేగాయ్.

తలుపులు దగ్గరకు వేసి, అమ్మలక్కలంతా కిలకిల్లాడుతూ వెళ్ళిపోగానే గభాల్న బోల్ట్ పెట్టేసి, సుమ దగ్గరకు వచ్చి, ఆమెని ప్రియమారా కౌగలించుకొన్నాడు. అతని పరిష్వంగంలో నుండి జారి అతని కాళ్ళకి నమస్కరించింది సుమ.

''ఏయ్..ఏంటీ పాతకాలపు ఆచారాలు-నాకు నచ్చవ్ ఇలాంటివి'' అన్నాడు సౌరభ్-సుమని లేవదీస్తూ.

''ఈ పెళ్ళే గనుక జరగకపోతే అమ్మానాన్నలిద్దరూ ఖచ్చితంగా ఆత్మహత్య చేసికొని ఉండేవాళ్ళు. వాళ్ళకి పునర్జన్మనిచ్చిన భగవంతుడే మీరు. మీకు కృతజ్ఞతలు చెప్పుకోనీయండి'' అంది సుమ.

## రాజకీయనేత

**సినిమాల్లో నటిస్తూ ఆ తరువాత రాజకీయరంగంలోకి ప్రవేశించి ఓ వెలుగు వెలిగినవాళ్ళు చాలామంది ఉన్నారు. సినీ గ్లామర్‌తో రాజకీయరంగంలో రాణించాలనుకునే వ్యక్తుల జాబితాలో రవీనాటాండన్‌ని చేర్చే టైం ఎంతో దూరంలో లేదనిపిస్తోంది. రవీనాటాండన్ తన ట్రాక్‌ని మార్చాలనుకుంటున్నట్టుంది. లేడీ సూపర్‌స్టార్ అమితాబ్ తరహాలో ఆమె రాజకీయరంగ ప్రవేశం చేస్తున్నట్టు వినికిడి. త్వరలో జరగనున్న ఎన్నికల్లో కేంద్రంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం తరపున ప్రచారం చేయాలనుకుంటున్నట్టు ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ఇదే జరిగితే రాజకీయరంగంలో మరో సంచలనం రాబోతుందంటున్నారు.**

''అయితే కేవలం కృతజ్ఞత వల్ల పెళ్ళికి ఒప్పుకొన్నావా? నామీద ఇష్టంతో కాదా?'' కాస్త హర్టవుతూ అడిగాడతను.

''ఛ..అలాకాదు. నాకు మీరంటే ఇష్టం కల్గినా, మీ ఆస్తిపాస్తుల్ని చూసి ప్రేమించానని మీరనుకొంటారని చెప్పలేదు. మంచి స్నేహితుడు దొరికాడని మాత్రమే సంబరపడ్డాను.''

''మరి నా ప్రపోజల్‌కి జవాబీయలేదేం- నేనే ముందుగా నా ప్రేమ గురించి, పెళ్ళి గురించి చెప్పినప్పుడు అలాంటి భావం నీకు రాకూడదు గదా'' అన్నాడు.

''మేం ఇల్లు ఖాళీ చేయటం వల్ల మీ లెటర్ అడ్రస్‌లు మారి నాచేతికి అందేసరికి చాలా ఆలస్యం అయింది. ఈ మధ్యకాలంలో మా నాన్నమ్మ కోసం నా పెళ్ళిని హడావుడిగా నిర్ణయించడం-పెళ్ళి రెండ్రోజుల్లో జరుగుతుందనగా పెళ్ళికొడుకు తల్లి చనిపోడంతో 'నాది ఐరన్ లెగ్' అంటూ పెళ్ళిని కాన్సిల్ చేశారు వాళ్ళు. అదీ కాన్సిల్ అయింది. మంచి ఉద్యోగం ఉన్నా-దురదృష్టపు జాతకురాలినంటూ వచ్చే సంబంధాలన్నీ తిరిగి పోతూండంతో ముందు చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు చేసెయ్యిమని చెప్పాను. కానీ నాన్నగారు అది సంప్రదాయానికి విరుద్ధం అంటూ-శక్తికి మించిందే అయినా వివేక్ వాళ్ళడిగిన కట్నానికొప్పుకుని పెళ్ళి చేయాలనుకున్నారు. మరేం దురదృష్టమో మాకు అప్పు ఇస్తానన్న వ్యక్తికి ఏదో లాస్ వచ్చిందని డబ్బు ఇవ్వలేదు. దాంతో ఈ సంబంధమూ తప్పిపోయింది'' ఇంకా ఏదో చెప్పబోతున్న సుమ మాటలకు అడ్డొస్తూ

''నేను అదృష్టవంతుడిని కాబట్టి, నా ప్రేమ నిజమైనది కాబట్టి, నా చేత్తో నీకు తాళి కట్టాలని ఉంది కాబట్టి, అవన్నీ జరిగాయ్. ఇక గతాన్ని మరిచిపో. నా నిరీక్షణ ఫలించినందుకు ఎంత ఆనందంగా ఉందో తెలుసా? నేను పెళ్ళి చేసుకోనేమోనన్న బెంగతో అమ్మానాన్నలు మంచం పట్టారు. నేనీ పెళ్ళికి ఒప్పుకోగానే ఎంతో చిత్రంగా త్వరగా కోలుకొన్నారు. అందుకు నీకు నేను కృతజ్ఞతలు చెప్పుకోవాలి'' అన్నాడు.

'వద్దొద్దు. ఇది కృతజ్ఞతలు చెప్పుకొనే సమయం కాదంటూ' ఆమె అతడి పెదవుల్ని మూసివేసింది.

☆